133) ముఖారి

ప॥ నిరుహేతుకనిధివి నీవు। కరుణించు నీకు నొక్కటి విన్నపము॥

చ॥ దేవా నీమహిమ తెలియనెవ్వరివశ- । మీవల నీవే గతను టింతేకాక ।
భావించలేరు నిన్ను బ్రహ్మాదులుసహితము । నీవేడ నేనేడ నేనొక జంతువను॥

చ॥ చిత్తానహరి నాదిక్కు చేకొని యవలోకించవే । యిత్తల సంసారవార్ధి యీదుచున్నాడ ।

***



***

హత్తి చూచేవారేకాని అడ్డగించేవారు లేరు । పొత్తుల నాధర్మము పుణ్యము నీచేతిది॥

చ॥ అవధారు శ్రీవేంకటాధీశ నాజన్మము । కవిసి యింద్రియముల గట్టువడ్డాడ ।
జవళి నీపాదములే శరణము చొచ్చినాడ । తవిలి నీచిత్త మింతే తరవాత నికను॥